## పత్రికా రంగంలో సంచలనం 'ఉదయం'

- వరంగల్ లో పూర్వ పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళనం
- పాల్గొన్న సీనియర్ జర్నలిస్టులు



8లో..


# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 36
పేజీలు : 08 | వెల: రూ.5/-

సోమవారం
అక్టోబర్ 21, 2024

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




7లో..

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

- ఆనందోత్సవాల నడుమ ఆత్మీయ అభినందన సభ
- హాజరైన ప్రముఖులు

వరంగల్ జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభ ఆధ్యంతం ఉల్లాసంగా..ఉత్సాహంగా సాగింది. టీపీయూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు నాయకత్వంలో కోడం రవి ప్రకాష్ అధ్యక్షతన హనుమకొండ జిల్లా పరిషత్ హాల్ లో ఈ అభినందన సభ ఆదివారం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉద్యోగులు, పదోన్నతి పొందిన ఉద్యోగులు, ఉద్యోగ విరమణ పొందిన వారు, జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. **–వరంగల్ వాయిస్, వరంగల్**



8లో..

## ప్రతి బస్తా కొంటాం

- రైతుకు గిట్టుబాటు ధర అందిస్తాం
- రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- ఏనుమాముల మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



8లో..

## నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తుండ్లు

- పదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించని బీఆర్ఎస్
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



2లో..

## పొలాలకు రహదారి

- రూ.21.56 కోట్లతో నియోజకవర్గంలో ఏర్పాటు
- డిసెంబర్ 9 లోగా రైతులందరికీ రుణమాఫీ
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

# అమరులకు.. వందనం



వివరాలు 2లో..

- పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ
- అమర వీరుల స్థూపం వద్ద పుష్పాలు పెట్టి నివాళులు
- పాల్గొన్న కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు, బంధుమిత్రులు

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలను ఫణంగా పెట్టిన పోలీస్ అమరవీరులకు ఉమ్మడి వరంగల్ జిల్లా పోలీసులు, అధికారులు, బంధుమిత్రులు వందనం చేశారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని, వారి త్యాగాలు చిరస్మరణీయం అంటూ కొనియాడారు. తెలంగాణ పోలీసులు విధి నిర్వహణలో తమ ప్రాణాలైనా వదులుతారు తప్ప శాంతి భద్రతలు, నిఘా విషయంలో ఎక్కడ వైఫల్యం చెందట్లేదంటూ కితాబిచ్చారు. దేశంలోనే తెలంగాణ పోలీసులకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. గత ఏడాది నుంచి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 241మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతోపాటు వరంగల్, హనుమకొండ కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, కర్నల్ రవికుమార్ హాజరై ఘనంగా నివాళులర్పించారు. –వరంగల్ వాయిస్, వరంగల్







# అమరులకు.. వందనం

- పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- అమర వీరుల స్థూపం వద్ద పుష్పాలు పెట్టి నివాళులు
- పాల్గొన్న కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు, బంధుమిత్రులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుంచి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 241మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో పాటు వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, కర్నల్ రవికుమార్ రవి, డీసీపీలు షేక్ సలీమా, రవీందర్ తో పాటు ఏసీపీలు, అదనపు ఏసీపీలు, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్ఐ స్పర్జన్ సారధ్యంలో సాయుధ పోలీసులు 'శోక్ శ్రస్త్' చేసి అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## ప్రజా సేవే లక్ష్యం..

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను ఆర్పించిన పోలీసులు మహనుభావులని, వారు చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నితి, నీజాయితీతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే ఉంటారన్నారు. వారు మన మధ్య లేకున్నా మనం వారిని స్మరిస్తూనే ఉంటామన్నారు. అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. వారికి ఎలాంటి సమస్య ఉన్నా పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ హామీ ఇచ్చారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుంచి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో పోలీసులు అధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళాబృందం సభ్యులు పాల్గొని పోలీసు అమరవీరులకు జోహర్లు అర్పించారు.

## రక్తదానం చేసిన పోలీసులు..

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో ఎంజీఎం రక్తనిది సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు. హనుమకొండ, కాజీపేట, కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని యువకులు, పోలీస్ అధికారులు ఉత్సాహం ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానము చేసిన వారికి సీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్దీ డ్రింక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీ దేవేందర్ రెడ్డి, హనుమకొండ సీఐ సతీష్ కుమార్, ఇన్ స్పెక్టర్లు రవికుమార్, సత్యనారాయణ రెడ్డి, ఎస్సై పరశురాములు, సతీష్, ఎంజీఎం రక్తనిది ఇంచార్జి ఆశతో పాటు ఎస్సైలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పొలాలకు రహదారి

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**



**వరంగల్ వాయిస్, ములుగు :** నియోజకవర్గంలోని రైతుల వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు వీలుగా రహదారి సౌకర్యం కల్పించనున్నట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. గోవిందరావుపేట, ఎస్ఎస్ తాడ్వాయి మండలాల్లో రూ.21.56 కోట్ల సీఆర్ఆర్, ఎంఆర్ఆర్ నిధులతో 15 రహదారుల ప్రత్యేక మరమత్తు పనులకు సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ తో కలసి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. అనంతరం సీఎస్ఆర్ నిధులు మౌరిటెక్ ఐటీ సంస్థ సౌజన్యంతో వెంకటాపూర్ జడ్ పీహెచ్ఎస్ లో 10 కంప్యూటర్ లతో ఏర్పాటు చేసిన ల్యాబ్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు నూతన పరిజ్ఞాన విద్యను నేర్చుకోవడానికి ప్రయత్నించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ములుగు జిల్లాలో 176 మందికి ఉపాధ్యాయ పోస్టులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించడానికి అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు అన్ని కులాల విద్యార్థులు ఒకే చోట విద్యను అభ్యసించడానికి ఇటీవల ఇంచర్ల గ్రామ సమీపంలో రూ.125 కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. రైతులు ఇబ్బందులకు గురికాకుండా పంట పొలాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం విస్తరిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతాల్లో పాఠశాలలు, ఆస్పత్రుల భవనాల నిర్మాణం కోసం అనుమతి ఇవ్వకపోవడంతో నూతనంగా కంటైనర్ పాఠశాల, ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం గోవిందరావు పేటలో 13, తాడ్వాయిలో 35 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కులను మంత్రి సీతక్క పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలల్లో పంచాయతి రాజ్ ఈఈ అజయ్ కుమార్, డీఈఓ పాణిని, మౌరిటెక్ ఐటి కంపని ప్రతినిధులు నందమోహన్, మనోజ్ కుమార్, హెడ్మాస్టర్ రాధిక, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు ఫరీద బేగం, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతక్కను కలిసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్

ములుగు జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ తో పాటు సభ్యులు మర్యాద పూర్వకంగా సీతక్కను కలిశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ తో పాటు సభ్యులను శాలువాలతో మంత్రి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..జిల్లాలోని రైతుల అభివృద్ధికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నిరంతరం శ్రమించాలని సూచించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లుల సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహోదరి రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అక్కల రఘోత్తం, సంయుక్త కార్యదర్శి భద్రయ్య, ఈసీ బాడీ మెంబర్ ఎల్ లక్ష్మీనారాయణ, బాయిల్డ్ మిల్లర్స్ శ్రవణ్ కుమార్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
సోమవారం 21, అక్టోబర్ 2024
www.warangalvoice.net

# రంగాయ చెరువు రిజర్వాయర్ ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి

## వరంగల్ కలెక్టరేట్ ఎదుట రైతుల ధర్నా



**వరంగల్ వాయస్, వరంగల్ :** జిల్లాలోని నల్లబెల్లి మండలం గోవిందా పూర్ శివారులోని రంగాయ, ఎర్రాయ చెరువులను కలిపి రిజర్వాయర్ చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరుతూ, రంగాయ చెరువు నిర్మాణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రాంత రైతులు వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట 15 నిమిషాలు ధర్నా చేశారు. గోవిందా పూర్ శివారులోని ఈ రెండు చెరువులను రిజర్వాయర్ చేయడం వల్ల 8 గ్రామాలు 5000 పైగా ఎకరాలు, పదివేల కుటుంబాలు నిరాశ్రయులయితారని ధర్నాలో పాల్గొన్న రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో పాల్గొన్న రైతుల ఉద్దేశించి పోరాట కమిటీ నాయకులు గూబరాజు సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గంగుల దయాకర్, రాచర్ల బాలరాజు, రైతు కూలి సంఘం జిల్లా నాయకులు ఈర్లపైడి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 సంవత్సరంలోనే నాటి ఎమ్మెల్యే అయినటువంటి దొంతి మాధవరెడ్డి, రంగాయ చెరువు రిజర్వాయర్ నిర్మాణానికి పూనుకోగా ప్రజలు వ్యతిరేకించి పోరాడారని కొంతమందిపై కేసులు కూడా నమోదయాయని, తర్వాత రిజర్వాయర్ నిర్మాణం ఉపసంహరించుకున్నారని వారు తెలిపారు. ఇటీవల జరిగిన దేవాదుల ప్రాజెక్టు సమీక్ష సమావేశంలో నర్సంపేట ఎమ్మెల్యే అయిన దొంతి మాధవరెడ్డి మళ్లీ రంగయ్య చెరువును రిజర్వాయర్ చేయాలని ప్రతిపాదనను పెట్టారని, దీనిపై రైతులు ఎమ్మెల్యేపే అడగగా కప్పదాటు మాటలు చెబుతూ తప్పించుకుంటున్నారని వారు అన్నారు. గోవిందా పూర్ శివారులోని పాత గోవిందా పూర్, కొత్త గోవిందా పూర్, మూడు చెక్కలపల్లి, ఆశ్రవెల్లి లైన్ తండా, మురళి నగర్, ఇట్టీయ తండా, లక్ష్మీ నగర్, గణేష్ నగర్, చైతన్య గ్రామాలు ముంపుకు గురై ప్రజలు నిరాశ్రయులు గా మారతారని తెలిసి కూడా నర్సంపేట ఎమ్మెల్యే ఈ ప్రతిపాదన పెట్టడం సరైనది కాదన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపేసి ఆదివాసి, దళిత, గిరిజన ప్రజలను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వగా ఇరిగేషన్ అధికారి ద్వారా సమాచారం తెలుసుకొని ఎటువంటి ప్రతిపాదన వచ్చిన మీకు సమాచారం ఇస్తామని వినతి పత్రాన్ని ప్రభుత్వాన్ని పంపిస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పరికి రత్నం, లావుడియా తిరుపతి, తడక కోమలకుంట్ల ప్రతాప్, బాదావత్ బాలు, గుండెబోయిన తిరుపతి, ఏ సదయ్య, సాంబయ్య, మునిగాల రమేష్, జక్కుల పుష్పమ్మ, కొట్టం మమత, అంబాలిలతో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ బుట్టదాఖలు

## మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ఆచరణ సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రైతులను నిలువునా మోసం చేస్తుందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆరోపించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వానకాలం పంటలకు రైతు భరోసా ఇవ్వమని ప్రకటించడంపై బీఆర్ఎస్ నాయకులు నిరసనకు దిగారు. కురవి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీల అమల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వచ్చే అన్ని ఎన్నికలలో ఆ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కురవి మండలాధ్యక్షుడు తోట లాలయ్య, యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోతు రవినాయక్, కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామచంద్రయ్య, మాజీ ఆలయ చైర్మన్ బాదావత్ రాజునాయక్, మాజీ వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్‌కు రైతుల ఉసురు తప్పదు




**వరంగల్ వాయిస్, రేగొండ :** అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతులను ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు అన్నదాతల ఉసురు తప్పదన్నారు. వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ చర్యకు నిరసనగా ఆదివారం ఉమ్మడి రేగొండ మండల కేంద్రంలో భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు జ్యోతి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేంధర్ ఆధ్వర్యంలో పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై రైతులతో కలిసి మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంకం రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధుకు రాం రాం చెబుతుందని ఎన్నికలకు ముందే కేసీఆర్ చెప్పిన మాటలను రేవంత్‌రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందని తెలిపారు. వానాకాలం రైతు భరోసాను ఎగ్గొట్టి రైతుల నోట్లో రేవంత్ రెడ్డి మట్టి కొట్టాడని మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కార్ కు రైతుల ఉసురు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. కేసీఆర్ రూ.10వేల ముష్టి వేస్తున్నాడు.. మేము రూ.15 వేలు ఇస్తామన్న సిఫాయి ఇప్పు డు ఎక్కడ అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి రైతుల వద్దకు వెళ్తే వీపు చింతపండు అవటం ఖాయమన్నారు. వానాకాలం రైతు భరోసా ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వాల్సిందేనని.. లేదంటే కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు రూపిరెడ్డి చంద్రారెడ్డి, ఎంపీటీసీ హమీద్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కానుగంటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు దగ్గు సంధ్య వెంకటేశ్వరరావు, గండ్ర యువసేన అధ్యక్షుడు సుదనబోయిన సుమన్, గండ్ర యువసేన మండల ప్రధాన కార్యదర్శి సాదు నగేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రఘుశాల తిరుపతి, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాట్ల రాజేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో సభ్యులు అవ్వండి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని ప్రతి పోలింగ్ బూత్ లలో 200 కు తగ్గకుండా సభ్యత్వాలు చేయాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సోమవారం మండలంలోని పెంచికలపేట గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ భారతీయ జనతా పార్టీలో సభ్యులుగా చేర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశ హితం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని కొనియాడారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీని, ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీని చూస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధిని కుంటుపడేలా చేస్తున్నారని, 2047 వరకు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా చేయాలని లక్ష్యంతో ప్రధాని మోడీ పని చేస్తున్నారన్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీలో చేరేందుకు యువకులు చాలామంది ఉత్సాహం చూపుతున్నారు. కనుక మన మండలంలోని అన్ని గ్రామాల్లో యువకుల దగ్గరికి పోయి హిందూ ధర్మ రక్షణ కోసం కంకణం కట్టుకున్న బీజేపీకి సపోర్ట్ గా ఉండాలని కోరారు. కులాలకు, మతాలకు అతీతంగా అందరూ బీజేపీ సభ్యత్వం తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మండల సభ్యత్వ ప్రముఖ్ ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు సముద్రాల రవి, మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బూత్ అధ్యక్షులు బోల్లెపల్లి రాజు, ఓబీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లికొండ వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో రాజకీయ సందడి



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో రాజకీయం అప్పుడే వేడెక్కింది. ఎమ్మెల్యే ఎంపీ ఎలక్షన్స్ అయిపోయి సరిగ్గా ఏడాది పూర్తి కాకముందే మరో ఎన్నికతో పల్లెల్లో రాజకీయ సందడి మొదలైంది. వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పలపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ముందస్తుగానే ప్రచారం మొదలు పెట్టాడు. తనను సర్పంచిగా గెలిపిస్తే ఎలాంటి పనులు చేపడతానో తెలిపే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అప్పుడే ప్రచారం ప్రారంభించాడు. ఎవరినో విమర్శించి గ్రామ అభివృద్ధిపై చర్చించే బదులు తానే స్వయంగా సర్పంచ్ అయితే ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తానో తెలిపారు. గ్రామ పెద్దలతో చర్చించి మ్యానిఫెస్టో కూడా తయారు చేశాడు. అందులో భాగంగానే ఐదు హామీలను ప్రజల ముందు ఉంచానని సర్పంచ్ ఆశావాహ అభ్యర్థి రేకం శ్రీనివాస్ తెలిపారు. తాను ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై గ్రామస్తులు అపూర్వంగా స్పందించి సలహాలు, సూచనలు అందిస్తున్నారని తప్పకుండా రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. దీంతో ఒక్కసారిగా మండల వ్యాప్తంగా రాజకీయంగా చర్చ మొదలైంది. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం బీసీ గణనపై నివేదిక రానే లేదు.. రిజర్వేషన్లు ఖరారు కాకముందే ఆశావాహుల రాజకీయ ప్రచారంతో పల్లెల్లో రాజకీయంగా సర్పంచ్ ఆశావాహులు అప్పుడే క్యాంపు రాజకీయాలు మొదలుపెట్టారు.

# మైమ్ ప్రదర్శనలో విద్యార్థిని సంజన ప్రతిభ



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన తిప్పర్తి నరేందర్ రెడ్డి-రేణుకల కుమార్తె సంజన రాష్ట్ర స్థాయి మైమ్ పోటీలకు ఎంపికైంది. చిన్న తనం నుంచే కళల పట్ల అభిరుచి కలిగిన సంజన కొడకండ్ల మండలంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ నిర్వహించే కళా మహెూత్సవ్ పోటీలో భాగంగా సంజన జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా సంజనను తల్లిదండ్రులు, గ్రామస్తులు పలువురు అభినందించారు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో ప్రథమంగా నిలవాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# క్లాబాక్‌తో ఎల్ఐసీ ఏజెంట్లకు తీవ్ర నష్టం

## నిబంధనను వెంటనే తొలగించాలని ధర్నా



**వరంగల్ వాయిస్, ములుగు రోడ్డు :** ఐఆర్డీఏ, ఎల్ఐసీ అవలంబిస్తున్న ఏజెంట్ వ్యతిరేక విధానాలపై సోమవారం ఎల్ఐసీ ఏజెంట్లు వరంగల్-2 శాఖ ఎదుట లంచ్ అవర్ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వైవీ కృష్ణారావు పాల్గొని ఏజెంట్ల ధర్నాకు సంఘీభావం తెలిపారు. ధర్నాలో బ్రాంచ్ అధ్యక్షుడు పబ్బ రాజా శ్రీనివాసరావు మాట్లాడుతూ క్లాబాక్ అనేది ఏజెంట్స్ కు ఎంతో నష్టం చేకూర్చే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దానిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అశోక్, కోశాధికారి శ్రీనివాస్, ముఖ్య నాయకులు రాజిరెడ్డి, తిరుపతి, కోటేశ్వరరావు, రమేష్, సత్యనారాయణ, సతీష్, శ్రీను, సురేందర్, రవిబాబు, రవీంద్ర, సంతోష్, తిరుపతి రెడ్డి, మహిళా నాయకురాలు సునీత, ప్రతిమ, రజని, గోలి శ్రావణి, వంద మంది ఏజెంట్లు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా హనుమకొండ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ, భీమారంలోని శుభం ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవేట్ హాస్టల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఏరుకొండ పవన్ గౌడ్ ఆధ్వర్యంలో దాదాపు 25 మంది హాస్టల్ అసోసియేషన్ సభ్యులు రక్త దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, హనుమకొండ సీఐ సతీష్ కుమార్, ఎస్సై పరశురాములు, సతీష్ తో పాటు 25 మంది రక్త దానం చేశారు.

## అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటా



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ విధి నిర్వహణ లో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం స్మృతి పరేడ్ లో పాల్గొని పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న భారత్, చైనా సరిహద్దులోని ఆక్సయ్ చిన్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిలో అసువులు బాసిన సీఆర్పీఎఫ్ జవాన్ల త్యాగాలకు ప్రతీకగా అక్టోబర్ 21న దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసులు బాసిన పోలీసులను స్మరిస్తూ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్నిజరుపుకుంటామన్నారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 214 మంది పోలీసులు వీర మరణం పొందారన్నారు. పోలీస్ వీధి నిర్వహణ 24 గంటలు అత్యంత శ్రమతో కూడుకున్నదని, పగలు, రాత్రి, ఎండా, వాన అనే తేడా లేకుండా విధులు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో ఇటీవల వర్షాలు, వరదల సమయంలో 24 గంటలు విధులు నిర్వహించి ఎందరో ప్రజల ప్రాణాలు కాపాడమన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటామని ఆ కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ నగర్ కాలనీ షటిల్ టీం రక్త దానం



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** పోలీస్ అమరుల దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పిలుపు మేరకు కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో ఆదర్శ నగర్ కాలనీ షటిల్ టీం రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్త దానం చేసిన వారిలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ కుమ్మరి అశోక్, భూపెల్లి రాజు, కొండగొర్ల రాంనారాయణ, ఆత్మకూరి కుమార్, మరుపాక రాజేంద్ర ప్రసాద్, గూడెపు సురేందర్ పంతకాని వినయ్ తదితరులు ఉన్నారు. రక్త దానం చేసిన సభ్యులను కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జున రావు, ఎస్ఐ అభినవ్ ప్రత్యేకంగా అభినందించారు

## నాలుగవ బెటాలియన్‌లో పోలీస్ అమరవీరులకు నివాళి



**వరంగల్ వాయిస్, మామునూరు :** నాలుగో బెటాలియన్ లోని పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద సోమవారం పోలీస్ అమరవీరుల దినోత్సవం (ఫ్లాగ్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమాండెంట్ అమరవీరుల స్తూపం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సాయుధ పోలీసులు 'శోక్ శ్రస్త్ ' చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం నుంచి ఇప్పటి వరకు మనదేశంలో విధినిర్వహణలో మరణించిన 214 మంది పోలీస్ అమరవీరుల పేర్లను కమాండెంట్ శ్రీ బి.రామ్ ప్రకాష్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేసి అమరులైన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. విధి నిర్వహణలో ప్రజలను రక్షించేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టిన పోలీసుల త్యాగాలు నేటి పోలీసులకు స్ఫూర్తిదాయకమన్నారు. అలాగే పోలీస్ అమరవీరుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీనివాసరావు, వీరన్న, రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు సర్వర్, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, అశోక్, కృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్



**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే "ను నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్ ముఖ్యతిథిగా హాజరై విధులలో ప్రాణాలర్పించిన అమరవీరుల స్థూపానికి పూల మాలల వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధులలో ప్రాణ త్యాగాలు చేసిన అమరుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులు ఎప్పటికీ మన హృదయంలో నిలిచిపోతారని, వారి త్యాగాలు మరువలేనివన్నారు. మనందరం వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలబడాలని పోలీస్ శాఖ తరపున వారి సమస్యలు తీర్చడంలో ముందుంటానని తెలియజేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన కూడా జిల్లా పోలీసులు ధైర్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. తమ ఉద్యోగ విధులలో ఎలాంటి ఒత్తిడి వచ్చిన ఎంత కఠినమైన పరిస్థితులు నెలకొన్న ఏ మాత్రం భయభ్రాంతులకు లోను కాకుండా జిల్లా పోలీసులు పనిచేస్తున్నారని వరదల సమయంలో ప్రజలను సంరక్షించడంలో భాగంగా ప్రాణాలకు తెగించి అహర్నిశలు శ్రమించారని, శాంతిభద్రతలు కాపాడడంలో ఎనలేని కృషి చేస్తున్నారని, ప్రతిరోజు పోలీసులు చేస్తున్న సేవల వల్లనే సమాజంలో న్యాయం, సురక్ష స్థాపించబడుతున్నదని ఒకే లక్ష్యం కోసం మనందరం కలిసి పని చేయాలని మన పోలీస్ శాఖ సమాజానికి దేశానికి సేవ చేయడం అత్యంత ప్రధానమైనదని దేశ భవిష్యత్తు కోసం మరింతగా కలిసి పని చేయాలని మన దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమ అనంతరం అమరవీరుల కుటుంబాలకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేసి వారి సమస్యల పట్ల చర్చించి వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీచేశారు. అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ రాములు, డీఎస్పీ రవీందర్, సీఐ ఏటూరునాగారం శ్రీనివాస్, సీఐ వెంకటాపురం కుమార్, సీఐ షేక్‌మస్తాన్, ములుగు ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్, మంగపేట ఎస్సై టీవీ సూరి, వాజేడు ఎస్సై హరీష్, ఆర్ఎస్ఐ గోపీచంద్, ఆర్ఎస్ఐ నిర్మల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణప సముద్రం ట్యాంక్ బండ్ అభివృద్ధి



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని కాకతీయ గణపసముద్రం ట్యాంకు బండ్ ను రూ.ఐదు కోట్లతో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అభివృద్ధి పరుస్తున్నారు. ఈ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. తొలుత వార సంత ప్రదేశం నుంచి చెరువుగట్టుకు భారీ రోడ్డును వేశారు. ఈ క్రమంలో చెరువుగట్టు చివరి మత్తడి వరకు సీసీ రోడ్డును నిర్మించనున్నారు. అనంతరం చెరువుగట్టు పైన విద్యుత్ దీపాలు గ్రీనరీ ఏర్పాటు చేస్తారు. చెరువులో పర్యటనకు విహార ఆనందం కోసం బూట్లు కూడా త్వరలో నడపమన్నారు. ఈ క్రమంలో రాబోయే రోజుల్లో అతిథి గృహం, హోటల్ తదితర ఎన్నో ఏర్పాటు చేసి గణప సముద్రం గొప్ప పర్యాటక ప్రదేశంగా విరాజింపజేయనున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గణప సముద్రం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం ఎమ్మెల్యే జీఎస్సార్ పరిశీలించిన క్రమంలో వరంగల్ వాయిస్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆర్.రాజేందర్, నాయకులు వి.అశోక్, ఎండీ చోటామియా, ఎం.శివ శంకర్ గౌడ్, ఏం.దేవేందర్, డి.దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** మండలంలోని భీమారం, నాగారం గ్రామాలలో జరుగుతున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో ఆకస్మికంగా హనుమకొండ జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.వెంకటనారాయణ సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పికార్నో అనే వైరస్ వల్ల వస్తుందని, ఈ వ్యాధి సోకిన పశువులు తీవ్రమైన జ్వరంతో పాటు నోరు, గిట్టల మధ్య బొబ్బలు, పుండ్లు ఏర్పడి పశువు నీరసించి పాల దిగుబడి తగ్గుతుందన్నారు. కాబట్టి, ఈ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించి ఉచితంగా వ్యాక్సిన్ సరఫరా చేస్తుందని తెలిపారు. పశుపోషకులు మీ గ్రామానికి సిబ్బంది వచ్చినప్పుడు తప్పక టీకాలు వేసుకొని సహకరించి తెలంగాణ రాష్ట్రాన్ని గాలికుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా ప్రకటించే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి పశువైద్యాధికారి డాక్టర్ క్రాంతి, సిద్ధాపూర్ పశువైద్యాధికారి డాక్టర్ అర్చన, చింతగట్టు పశు సంపద అధికారి బింగి సురేశ్, సిబ్బంది అజీమ్ పాషా, రమేష్, ఎల్లస్వామి, రాహుల్, అలీ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత



**వరంగల్ వాయిస్, గీసుగొండ :** వరంగల్ టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆదేశాల మేరకు పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా డంప్ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో గీసుగొండ పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ బృందం గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్కుర్తి గ్రామంలోని జ్ఞానశ్రీ పౌల్ట్రీ ఫారానికి చేరుకుని మొత్తం 12.4 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.28,750 ఉంటుందని, గీసుగొండ మండలం చుట్టుపక్కల గ్రామాల నుంచి పౌల్ట్రీ ఫారం యజమాని పీడీఎస్ రైస్ కొనుగోలు చేసి అక్రమంగా పౌల్ట్రీకి దాణా కోసం పీడీఎస్ బియ్యాన్ని బ్రోకెన్ రైస్‌గా మార్చినట్లు విచారణలో తేలింది.నిందితుడు బొమ్మినేని రాజేంద్రప్రసాద్ రెడ్డిగా గుర్తించి నిందితుడితో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తులను తదుపరి చర్యల నిమిత్తం గీసుగొండ పోలీసులకు అప్పగించారు.ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ జి. బాబు లాల్, టాస్క్ ఫోర్స్ టీమ్, గీసుగొండ పోలీసులు పాల్గొన్నారు.

## నగరంలో మెడికల్ మాఫిమా



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలో మెడికల్ వ్యవస్థ మాఫిమాగా కొనసాగుతున్న అధికారులు పట్టిచుకోవడం లేదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నోముల కిషోర్ అన్నారు. సోమవారం 49వ డివిజన్ ప్రగతినగర్ లో ఆయన మాట్లాడుతూ నగరంలో పలువురు ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం వైద్యాన్ని వ్యాపారంగా మార్చుకొని రోగులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. వైద్య వ్యాపారం కోసం ప్రత్యేకంగా పీఆర్వో లను ఏర్పాటు చేసుకొని రోగులను తీసుకువచ్చే ఆర్ఎంపీ, పీఎంపిలకు 25 నుంచి 35 శాతం కమిషన్ ఇస్తూ దందా చేస్తున్నారన్నారు. ముఖ్యంగా డయాగ్నోస్టిక్ సెంటర్లలో ఎంఆర్ఐ స్కానింగ్ ల పేర 50 శాతం కమిషన్లు ఇస్తూ రోగులను దోపిడీ చేస్తున్నారన్నారు. డీఎంహెచ్ఓ వెంటనే స్పందించి ప్రైవేట్ హాస్పిటల్లలో జరుగుతున్న ఈ కమిషన్ దందాపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే రానున్న రోజుల్లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ కార్యాలయాన్నీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి కర్ణాకర్, రచపుడి యువన్, అరవింద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయండి

## మంత్రి దామోదర రాజనరసింహాతో టీయూడబ్ల్యూజే భేటీ



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** గత ఐదేళ్ల నుంచి రాష్ట్రంలో జర్నలిస్ట్స్ హెల్త్ స్కీం (జేహెచ్ఎస్) సక్రమంగా అమలుకాక పోవడంతో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అది అమలయ్యేలా పగడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహాను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం బంజారా హిల్స్ లోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో, మంత్రి దామోదర రాజనర్సింహాను, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్.వి.కర్ణన్ ను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఈజేహెచ్ఎస్ పథకాన్ని ప్రవేశపెట్టి, హెల్త్ కార్డులు జారీ చేయగా, ఆ పథకం 2019వరకు సక్రమంగా పనిచేసిందని విరాహత్ అలీ తెలిపారు. కారణాలు ఏమిటో తెలియదు కానీ గత ఐదేళ్లుగా వైద్యం కోసం జర్నలిస్టులు కార్పొరేట్ ఆసుపత్రులకెళ్తే హెల్త్ కార్డులను తిరస్కరిస్తున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఐదేళ్ల కాలంలో వివిధ ప్రమాదాలు, కరోనా కాటు, ఆయా వ్యాధులకు గురై రాష్ట్రంలో దాదాపు 300మంది జర్నలిస్టులు అకాల మరణానికి గురైనట్లు ఆయన తెలిపారు. పథకం అమలుకాక పోవడంతో పలువురు జర్నలిస్టులు అప్పులు చేసి చికిత్స పొందుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతా కల్పించాలని మంత్రి దామోదర రాజానరసింహాను కోరారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్యూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, హెచ్ యూజే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.

### త్వరలో ఉన్నత స్థాయి సమావేశం : మంత్రి దామోదర రాజనరసింహా..

ఆరోగ్య పథకం విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలుచేసే విషయంలో త్వరలో శాఖా పరంగా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి చర్చిస్తామని టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర రాజనరసింహా హామీఇచ్చారు. ఈ పథకాన్ని ట్రస్ట్, థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారానైనా నిర్వహించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అధికారులతో సమావేశమై, తదుపరి జర్నలిస్టు, ఉద్యోగ సంఘాల బాధ్యులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# దాతృత్వం చాటుకున్న విద్య హెర్బ్స్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్దే విద్య హెర్బ్స్ ఆకాంక్షనని జనరల్ మేనేజర్ రాజేష్ అన్నారు. మరిపెడలోని విద్య హెర్బ్స్ సంస్థ వారు దాతృత్వం చాటుకున్నారు. మరిపెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్య హెర్బ్స్ సంస్థ వారు మూడు లక్షల రూపాయల వ్యయంతో పాఠశాల సభావేదికను నిర్మాణం చేపట్టారు. సోమవారం లక్ష రూపాయల విలువ గల కంప్యూటర్లు, సౌండ్ సిస్టమ్ సామాగ్రిని ప్రధానోపాధ్యాయులు అనంతరావు సంస్థ జనరల్ మేనేజర్ రాజేష్, డిప్యూటీ మేనేజర్ శివ కేమిశెట్టి, అకౌంటెంట్ వసంత్, కంపెనీ ప్రతినిధి శ్రావణ్ లు అందించారు. ఈ సందర్భంగా విద్య హెర్బ్స్ జనరల్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ విద్య హెర్బ్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ శ్యామ్ ప్రసాద్ దాతృత్వంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలన్నవారి ఆకాంక్ష మేరకు సభా వేదికను నిర్మించి ఇచ్చామని, బాలికల అవసరాలకు తగినట్లుగా ఆధునిక మరుగుదొడ్లను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని, విద్య హెర్బ్స్ వారు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం సంతోషదాయకమని, పాఠశాలకు కావలసిన అన్ని వసతులు కల్పిస్తున్నందుకు గాను, వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రెటరీ రాంమోహన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీకి దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దళిత బిడ్డలకు వైస్ ఛాన్సలర్ గా ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో ఉమ్మడి పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో పరకాల బస్టాండ్ కూడలి వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం చేశారు. వీసీల నియామకాలలో దళిత జాతికి ఎక్కువ ప్రాధాన్యత నిచ్చిన రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మకంటి చంద్రమౌళి మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ రెడ్డి పాటుపడుతున్నారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల కోసం ప్రజాసంక్షేమ పథకాలతో, ఎస్సీ సంక్షేమం కోసం మంచి పనులు చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం ఎస్టీ సెల్ కన్వీనర్ పాలకుర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పూరెల్ల సూర్యం, గోవింద సురేష్, ఒంటేరు వరుణ్, మడికొండ సంపత్, ఒంటేరు సుధాకర్, మడికొండ చంగల్, మేకల దేవరాజ్, తిక్క రామకృష్ణ, బొచ్చు రవికుమార్, ఎండీ యాకూబ్ పాషా, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, ములుగు :** కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డితో కలసి ఇంచార్జి అదనపు కలెక్టర్ సంపత్ రావ్ సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరించిన వాటికి పూర్తి సమచారంతో వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (42) దరఖాస్తులు రాగా, అందులో (16) రెవెన్యూ శాఖ, ఉద్యోగం కోసం (6), డబుల్ బెడ్ రూం ఇడ్ల కోసం (5), ఇతర శాఖలకు చెందినవి(15) ఉన్నాయి. స్వీకరించిన వాటిని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు జిల్లా వైద్యాధికారి అప్పయ్య, డీసీఓ సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా పశు వైద్యశాల అధికారి కొమురయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రకాష్, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి, తుల రవి, బీసీ వెల్ఫేర్ అధికారి, సీహెచ్.రవీందర్ రెడ్డి, డిప్యూటీ ఇన్ స్పెక్టర్ సర్వే అధికారి రాజ నర్సయ్య, జిల్లా ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పైపులైన్ లీకేజీతో తాగునీరు కలుషితం



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని బస్టాండ్ లో చాలా కాలం క్రితం మిషన్ భగీరథ మంచినీటి పైపులైన్ లీకేజ్ అయి మురికి నీరు కలుస్తుండగా కలుషితమైన మంచినీళ్లు తాగుతూ పలువురు రోగాల బారిన పడుతున్నారు. ఇది గ్రామ పంచాయతీ వారికి దృష్టికి వచ్చిన నిర్లక్ష్యంతో సవరించక పోవడంతో పలువురు నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. లీకేజీ నీటి నుంచి నిత్యం అనేక బస్సులు వెళుతుండడంతో పాటు పందులు కుక్కలు దొర్లుతుండగా తాగునీరు కలుషితమవుతున్నాయి. ఈ నీటి తాగుతున్న గ్రామంలో అనేకమంది విష జ్వరాలు దగ్గు, జలుబు, వాంతులు, విరోచనాల బారిన పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఇప్పటికైనా తాగునీరు కలుషితం కాకుండా గ్రామపంచాయతీ అధికారులు వెంటనే మేల్కొని పైపులైను రిపేర్ చేసి గ్రామస్తులకు స్వచ్ఛమైన మంచినీటిని అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

# 27న మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్

## వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని నయీంనగర్ మోషన్ ఐఐటీ నీట్ ఇన్ స్టిట్యూట్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మోషన్ ఐఐటీ నీట్ ఇన్ స్టిట్యూట్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 27న హనుమకొండ, నయీంనగర్ లోని మోషన్ ఐఐటీ, నీట్ ఇన్ స్టిట్యూట్ లో ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఎగ్జామ్ మోషన్ ఐఐటీ నీట్ ఇన్ స్టిట్యూట్ హెడ్ సెంటర్ కోటా రాజస్థాన్ వారు నిర్వహిస్తున్నారని, ఈ ఎగ్జామ్స్ లో దేశ వ్యాప్తంగా ప్రతిభ కనబరిచిన వారి కోసం రూ.150 కోట్లు స్కాలర్ షిప్, రూ. 2 కోట్ల ప్రైజ్ మనీ, 500 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందివ్వనున్నట్లు తెలిపారు. అలాగే మోషన్ వరంగల్ సెంటర్ నుంచి ఐదుగురు విద్యార్థులకు పూర్తి ఉచిత విద్య, ఐదు విద్యార్థులకు 50 శాతం ఫీజులో రాయితీతో మొత్తం రూ.18 లక్షలు స్కాలర్ షిప్ తో పాటు మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి ల్యాప్ టాప్ రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థికి ట్యాబ్లెట్ దాదాపు రూ. లక్ష రూపాయల విలువ గల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ ఎగ్జామ్ ఈ ఆదివారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఉంటుందని, 10వ తరగతిలోని ఫిజిక్స్, కెమిస్ట్రీ, మాథ్స్, బయో సైన్స్, మెంటల్ ఎబిలిటీ సెలబస్ మీద 31 క్వశ్చన్స్ తో 124 మార్క్స్ ఈ ఎగ్జామ్స్ ఉంటుందని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మిగతా వివరాల కోసం హనుమకొండ, నయీంనగర్ లోని మోషన్ ఐఐటీ, నీట్ ఇన్ స్టిట్యూట్ లో గాని లేదా ఈ క్రింద సెల్ నెంబర్ లకు గాని 97030 00850/51/52 ఫోన్ చేసి ఫ్రీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మోషన్ ఇన్ స్టిట్యూట్ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, మోషన్ బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బి.మురళి, మార్కెటింగ్ మేనేజర్ శనిగరపు సుమన్, మార్కెటింగ్ టీం సభ్యులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, పాక నాగరాజు, రచ్చ కుమార్, రవీందర్ రావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ విమర్శలు సిగ్గుచేటు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ సెంటిమెంట్ అడ్డు పెట్టుకొని అధికారంలోకి వచ్చి పదేళ్లు పాలించి రాష్ట్రాన్ని గాలికొదేలిసి కేసీఆర్ తన కుటుంబ సభ్యుల్లో ఎవరూ నిరుద్యోగులుగా లేకుండా చూసుకున్నారని హనుమకొండ గీత కార్మికుల విభాగం చైర్మన్ బొమ్మ చంద్రమౌళి గౌడ్ విమర్శించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల పాలు చేసిన ఘనత బీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఆ అప్పులకు గాను నెలకు రూ.6000 కోట్లు వడ్డీలు కడుతున్నారని తెలిపారు. అలాంటి బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కాకముందే ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ పుట్టినరోజు లోపు పూర్తి రుణమాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పది నెలల్లో పేదలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, గ్యాస్ కింద రూ.500 సబ్సిడి, మహిళలకు ఫ్రీ బస్సు రేవంత్ రెడ్డి సర్కార్ అందించి ప్రజల మన్ననలు పొందిందని తెలిపారు.

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

- **ఆనందోత్సవాల నడుమ ఆత్మీయ అభినందన సభ**
- **హాజరైన ప్రముఖులు**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పద్మశాలి ఉద్యోగుల ఆత్మీయ అభినందన సభ ఆదివారం ఉల్లాసంగా.. ఉత్సాహంగా కొనసాగింది. ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వారంతా టీపీయూఎస్ చేస్తున్న సేవలను కొనియాడారు. రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల చేస్తున్న ఉచిత సేవలకు తోడ్పాటును అందిస్తామన్నారు. అందరి సహకారంతోనే రాష్ట్ర సంఘాన్ని పటిష్టపరిచామని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోవడం రవి ప్రకాష్ తెలిపారు. ముఖ్యంగా విద్యా, వైద్య పరంగా పేద పద్మశాలి కులస్తులకు అండదండలు అందిస్తున్నట్లు వారు వివరించారు.

## సమాజ సేవలో..

సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగుల సంఘం ముందు ఉన్నదని తెలంగాణ ప్రాంత సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షేమ పథకాలను మన కులస్తులు, విద్యార్థులు వినియోగించుకోవాలని వారు కోరారు. ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగిన పద్మశాలి ఉద్యోగుల అభినందన సభలో వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి, హనుమకొండ కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కుసుమ సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఇంచార్జి డైరెక్టర్ మధుసూదన్, సహకార శాఖ ఉన్నతాధికారి రాచర్ల పరమేశ్వర్, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షురాలు పిట్ట ఉమాదేవి, కోశాధికారి లకుం నవీన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మార్గం ధర్మదేవ్, వెటర్నరీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బింగి సురేష్, దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు దేవులపల్లి రాఘవేందర్, వెటర్నరీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పంతగాని శ్రీనివాస్, ఆల్ ఇండియా పోస్టల్ యూనియన్ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి ఆడెపు నాగరాజు, కొండ బత్తుల రాజమౌళి, వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, సీనియర్ జర్నలిస్టులు వల్లాల వెంకటరమణ, వేముల సదానందం, బండారి ప్రమోద్ కుమార్, రిటైర్డ్ ప్రిన్సిపల్ వంగరి సూర్యనారాయణ, బూర రజిత, గుర్రపు రాజమౌళి, సూచన రాజు, సిరిమల్లె లింగమూర్తి, చిందం లింగమూర్తి, దేవులపల్లి సాయిరాజ్, మాచర్ల శివప్రసాద్, గుర్రపు మధుమోహన్, కుడికాల సత్యనారాయణ, కందగట్ల రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ అభినందన సభలో వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన వందమంది పద్మశాలీలను ఘనంగా సత్కరించారు.
















## హక్కులు సాధించుకోవాలి :

**ఈగ వెంకటేశ్వర్లు, టీపీయూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు**



ఐక్యత, సంఘటితంతోనే హక్కులు సాధించుకోవచ్చని తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు అన్నారు. హనుమకొండలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం పద్మశాలి ఉద్యోగుల ఆత్మీయ అభినందన సభ కార్యక్రమం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోడం రవి ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ సంఘం గత ఏడేళ్లుగా సమాజ సేవలో నిమగ్నమైందని చెప్పారు. పేదలకు అండగా నిలుస్తూ విద్యార్థినీ విద్యార్థులకు చేదుడుగా ఉంటున్నామన్నారు. పేద, ధనిక, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా స్నేహభావంతో అందరిని కలుపుకుపోతున్నామన్నారు. సభాధ్యక్షుడు కోడం రవి ప్రకాష్ మాట్లాడుతూ అసాధారణ ప్రతిభ మన పద్మశాలీల సొంతమన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా అన్ని రంగాల్లో మన వారు ఉన్నారని తెలిపారు. ఆపదలో ఉన్న పద్మశాలీల వివరాలు పంపిస్తే టీపీయూఎస్ ద్వారా ఆదుకుంటామని ఆయన తెలిపారు. రాజకీయాల్లో రాణిస్తున్న పద్మశాలీలకు అండగా నిలవాలని పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండు ప్రభాకర్ కోరారు. పద్మశాలి ఉద్యోగులు ఐక్యతతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. రాజకీయంగా మన వాటా కోసం అందరం కలిసికట్టుగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com

# ప్రతి బస్తా కొంటాం..

- రైతుకు గిట్టుబాటు ధర అందిస్తాం
- రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- ఏనుమాముల మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం





**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రైతులు పండించిన ప్రతి పత్తి బస్తాను కొనుగోలు చేయడంతోపాటు రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్ లోని ఏనుమాముల మార్కెట్ యార్డ్ లో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్ లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని దేశంలోనే మొదటగా ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని దృఢంగా నమ్మి దిగంత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, గిట్టుబాటు ధర, సబ్సిడీ విత్తనాల పంపిణీ, ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావడంతో రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామన్నారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకొచ్చి గరిష్ఠ ధరను పొందాలని మంత్రి సూచించారు. ఎనుమాముల మార్కెట్ కు వచ్చిన ప్రతి పత్తి బస్తాను కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. తేమను దృష్టిలో ఉంచుకొని ధర నిర్ణయించడం జరుగుతున్నందున, తేమ వల్ల రైతులు నష్టపోకుండా పరిశీలించేందుకు కమిటీని వేయడం జరిగిందన్నారు. పత్తి విక్రయించిన మూడు రోజుల్లోనే సంబంధిత రైతు బ్యాంక్ అకౌంట్ కు నేరుగా డబ్బులు జమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సులోచన, పోశాల పద్మ, భోగి సువర్ణ, చింతాకుల అనిల్, ఉమా దామోదర్ యాదవ్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, సీసీఐ జనరల్ మేనేజర్ అర్జున్ దుబే, మార్కెటింగ్ శాఖ జేడీ శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, సురేఖ, కాటన్ కొనుగోలు అధికారి కృష్ణారెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మార్నేని రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### తేమ 18 శాతంగా నిర్ణయించాలి..

ఖరీఫ్ సీజన్లో ముందుగానే వర్షాలు ప్రారంభమై నేటి వరకూ అప్పుడప్పుడు కురుస్తున్నందున పత్తిలో తేమ శాతం పెరిగి పోవడంతో రైతులు నష్టపోతున్నారని రైతు సంఘం రాష్ట్ర కనినర్ సోమిడి శ్రీనివాస్ తెలిపారు. అయితే సీసీఐ వారు 12శాతం తేమ ఉంటేనే కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా తేమ శాతాన్ని 18గా నిర్ణయించాలని కోరారు. లేకుంటే ఒక్కో క్వింటాకు రూ.1,000 నుంచి రూ.2 వేల వరకు రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ మేరకు మంత్రి వినతి పత్రం అందజేశారు.

### బొడ్రాయి ప్రతిష్ఠాపన లో..

నగరంలోని శాకరాసికుంటలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేయనున్న బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో 33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణతో కలిసి మంత్రి సురేఖ పాల్గొన్నారు. వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. గ్రామప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి దయ ప్రజలందరిపై ఉండాలనీ, అందరి జీవితాలు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వెలుగొందాలని మంత్రి ఆకాంక్షించారు.

### రక్షక కవచ కిట్ల పంపిణీ..

వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి గీత కార్మికులకు రక్షక కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోశాల పద్మ, భోగి సువర్ణ, చింతాకుల అనిల్, ఉమా దామోదర్ యాదవ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పాలత, జిల్లా అబ్కారీ అధికారి చంద్రశేఖర్, గౌడ సంఘ నాయకులు నర్సయ్య, శ్రీనివాస్, గౌడ సంఘ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తుండ్లు

**వరంగల్ వాయిస్, జనగామ :** అమాయకులైన నిరుద్యోగులను బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తప్పుదోవ పట్టిస్తున్నాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విమర్శించారు. సోమవారం జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి కడియం కావ్య, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, వైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు మార్కెట్ డైరెక్టర్ లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ.. జనగాం పాలకమండలి రైతుకు అండగా నిలబడి మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అమాయకులైన విద్యార్థులను, నిరుద్యోగులను అడ్డు పెట్టుకుని అనవసరమైన ఆందోళనలు చేస్తూ వారిని పెడదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్లలో, టీవీ ఛానల్ లో పోటీ పడి పెయిడ్ ఆర్టికల్స్ రాయించుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## లక్కీ డ్రాలో విజేతలకు బహుమతులు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ డిపో పరిధిలో హనుమకొండ నుంచి హైదరాబాద్ కు డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళలకు హనుమకొండ బస్టాండ్ ప్రాంగణంలో సోమవారం రీజినల్ మేనేజర్ విజయ భాను చేతుల మీదుగా లక్కీ డ్రా తీసి విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సానియా అఖ్తర్ (ఫోన్: 9959868916), మల్లిక (ఫోన్: 8501813655), జి.పల్లవి (ఫోన్: 9701681997) విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిపో మేనేజర్ బి.ధరమ్ సింగ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ భానుకిరణ్, వరంగల్–1 డిపో మేనేజర్ మోహన్ రావు, అకౌంట్స్ ఆఫీసర్ రవీందర్, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) నాజియా సుల్తానా, అలీ, కేవీ రెడ్డి, సిబ్బంది బస్టాండ్ లోని ప్రయాణికులు పాల్గొన్నారు.

## పత్రికా రంగంలో సంచలనం 'ఉదయం'




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** పత్రికా రంగంలో సంచలనాలకు 'ఉదయం'దిన కేంద్ర బిందువైందని సీనియర్ జర్నలిస్టులు దాసరి కృష్ణా రెడ్డి, కన్నా పరుశరాములు అన్నారు. తెలుగు పత్రికా రంగంలో పరిశోధనాత్మక జర్నలిజంతో ప్రారంభించిన నాటినుంచి సంచలనం సృష్టించిన ఉదయం దినపత్రిక వరంగల్ జిల్లాలో 1984 నుంచి 1995 వరకు పని చేసిన పూర్వ పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వరంగల్ లోని రత్న హోటల్ లోని సమావేశం మందిరంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ డేట్ లైన్లలో పనిచేసి 30 సంవత్సరాలుగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ముందుగా భద్రకాళి ఆలయానికి చేరుకొని సామూహిక పూజలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఆ తర్వాత వరంగల్ లోని రత్న హోటల్ లో రోజంతా సమావేశమై 1984 నుండి 1995 వరకు ఉదయం దినపత్రికలో పాత్రికేయులుగా పనిచేస్తున్న సమయంలో జరిగిన అనేక సంఘటనలను వివరిస్తూ, ప్రస్తుతం జీవన స్థితిగతులను, కుటుంబ నేపథ్యం వివరాలను పరస్పరం తెలియజేసుకున్నారు. ప్రస్తుతం ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (పీటీఐ)కు పాత్రికేయునిగా పనిచేస్తున్న దాసరి కృష్ణారెడ్డి చొరవతో సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురాములు, కూన మహేందర్, అచ్యుత రఘునాథ్, పెండెం వేణు మాధవరావు ఈ ఆత్మీయ సమ్మేళనానికి శ్రీకారం చుట్టారు. ఈ సమావేశంలో అందరికీ జర్నలిజంలో గురువైన దాసరి కృష్ణారెడ్డిని ఉదయం పూర్వ పాత్రికేయులు ఘనంగా శాలువాతో సత్కరించి సన్మాన పత్రం అందజేశారు. ప్రతి సంవత్సరం ఒక్కో ప్రాంతంలో ఇలాగే కలుసుకోవాలని, అందరి సంక్షేమం కోసం 'ఉదయం' సంక్షేమ నిధి పేరిట ఒక నిధిని ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సమ్మేళనంలో పాల్గొన్న వారందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ అపూర్వ (పూర్వ) ఉదయం పాత్రికేయుల సమ్మేళనంలో సామల సూర్య ప్రకాష్, డాక్టర్ సీవీ.అప్పారావు, సత్యనారాయణ, అయినవోలు కృష్ణమూర్తి, రాజమౌళి, భాస్కరాచారి, సదానందం, ఆదినారాయణ, మురళి, వెంకటేశ్వర్లు, సదాశివ్, గొడుగు శ్రీనివాస్, మోహన్ రెడ్డి, రమేష్, సంపత్, వాడపల్లి అజయ్ బాబు, ఆర్.లక్ష్మణ్ సుధాకర్ లతోపాటు ఆనాడు ఉదయం టెలి ప్రింటర్ ఆపరేటర్లుగా పనిచేసిన శర్మ, శ్రీధర్, టీవీఎన్.చారి, రమేష్, ఆనాటి ఉదయం దినపత్రిక హనుమకొండ, వరంగల్ ఏజెంట్లుగా పనిచేసిన శ్రీరామ్మూర్తి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com